



Visit us @ http://epaper.suryaa.com

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి

సోమవారం, 21 అక్టోబర్ 2024
పేజీలు : 08


# జిల్లా కాంగ్రెస్ పార్టీ లో మరోసారి బయటపడ్డ విభేదాలు..








- గ్రంథాలయ సంస్థ చైర్మన్ ప్రమాణ స్వీకారానికి హాజరుకాని ఎమ్మెల్యేలు
- ఓడిపోయిన నియోజకవర్గానికి ప్రాధాన్యత ఇస్తున్నారని ఆవేదన

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 20, సూర్య మేజర్ న్యూస్**

జిల్లా కాంగ్రెస్ పార్టీలో విభేదాలు మరోసారి బహిర్గతమయ్యాయి. ఆదివారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ప్రమాణ స్వీకారానికి జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు వచ్చినా కూడా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు పోచారం శ్రీనివాస్ రెడ్డి, మదన్ మోహన్ రావు, తోట లక్ష్మీ కాంతారావు తో పాటు మూడు నియోజకవర్గాల ముఖ్య నాయకులు కార్యక్రమానికి హాజరు కాలేదు. కేవలం మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి, సుభాష్ రెడ్డి మరియు ద్వితీయ శ్రేణి నాయకులు మాత్రమే కార్యక్రమానికి హాజరయ్యారు. గత కొంతకాలంగా ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీకి ఎమ్మెల్యేలు మదన్ మోహన్ రావు, తోట లక్ష్మీ కాంతారావు లకు సఖ్యత లేకపోవడంతో పాటు ఎమ్మెల్యే, పార్లమెంట్ ఎన్నికలలో కామారెడ్డి నియోజకవర్గంలో బిజెపికి మెజార్టీ వచ్చిన షబ్బీర్ అలీ కి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాధాన్యం ఇవ్వడంతో ఎమ్మెల్యేలు కినుక వాయించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా ఎన్నికైన మద్ది చంద్రకాంత్ రెడ్డి మొదటగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి ఆశించడంతో ముగ్గురు కాంగ్రెస్

2

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం.

**నాగిరెడ్డి పేట్, అక్టోబర్ 20, సూర్య మేజర్ న్యూస్**

నాగిరెడ్డిపేట్ మండలంలోని తాండూర్ జడ్ పీ హెచ్ ఎస్ పాఠశాలలో 1987 - 88 విద్యా సంవత్సరం పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా జరుపుకున్నారు. పాఠశాలలో పదవ తరగతి చదివి 36 సంవత్సరాల తరువాత పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. 36 సంవత్సరాల తరువాత తాము తిరిగి ఒక చోట కలవడం తమకు చాలా ఆనందాన్ని కలిగిస్తుందని పూర్వ విద్యార్థులు తెలిపారు. పాఠశాలలో చదివిన చిన్ననాటి పాత జ్ఞాపకాలను వారు గుర్తు చేసుకుంటూ ఆనందగా గడిపారు.తాము చదివిన పాఠశాలకు తమ వంతుగా ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మనోహర్ రెడ్డి, భీంరెడ్డి, రామాగౌడ్, ఎల్లయ్య, ప్రభాకర్ రెడ్డి, జగన్ రెడ్డి, నర్సింలు , తదితరులు పాల్గొన్నారు.



ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు.



## బడుగు బలహీనుల ఐక్యతా రాగం..

- బలమైన అభ్యర్థుల కోసం అన్వేషణ..
- పటిష్టమైన ప్రణాళికతో ముందుకు..
- చాప కింద నీరులా ప్రచార ప్రవాహం.

**ఆర్మూర్ ప్రతినిధి అక్టోబర్ సూర్య మేజర్ న్యూస్.**

రాజ్యాధికారమే లక్ష్యంగా బడుగు బలహీనుల మధ్య సయోధ్య కుదుర్చుకోవడం కోసం సమాయత్తమవుతున్నారు. పటిష్టమైన ప్రణాళికతో ముందుకు సాగడానికి ప్రణాళికలను సిద్ధం చేస్తున్నారు. నిరంతర ప్రక్రియలో భాగంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలను ఏకతాటిపైకి తీసుకురావడానికి కృషి జరుగుతోంది. రాబోయే రోజుల్లో జరిగే సార్వత్రిక ఎన్నికలలో విజయం సాధించడానికి అభ్యర్థుల అన్వేషణ కొనసాగుతోంది. ఏది ఏమైనప్పటికీ బడుగు బలహీన వర్గాలకు చెందిన అభ్యర్థులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందే విధంగా లోతుగా అధ్యయనం జరుగుతోంది. రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాలలో బలమైన నాయకత్వం ఏర్పాటు కోసం సన్నాహాలు చేస్తున్నారు. బహుజన వర్గాలు అన్నింట్లో ముందుండే విధంగా పక్క

2

## జిల్లా వ్యాప్తంగా బిఆర్ఎస్ నిరసన సెగ..






( వివరాలు లోపల పేజీలో )

# జిల్లా కాంగ్రెస్ పార్టీలో మరోసారి బయటపడ్డ విభేదాలు

( మొదటి పేజీ తరువాయి )

ఎమ్మెల్యేలు వ్యతిరేకించడంతో చివరికి ఎంపీ సురేష్ షెట్కార్, షబ్బీర్ అలీలు ముఖ్యమంత్రి వద్ద పట్టుబట్టి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పదవిని లాక్కోవడంతో ముగ్గురు ఎమ్మెల్యేలు ఆగ్రహంతో ఉన్నారు. జిల్లాకు సంబంధించిన కార్యక్రమం అయినా తమ అనుచరులకు అవకాశం కల్పించకపోవడంతో షబ్బీర్ అలీపై జిల్లా ఎమ్మెల్యేలు ఆగ్రహంతో ఉన్నారు. ఇకపై రాష్ట్రస్థాయిలో ఉన్న కార్పొరేషన్ పదవులతోపాటు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి మూడు నియోజకవర్గాలకు కేటాయించాలని ఇప్పటికే అధిష్టానానికి ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ఏది ఏమైనా జిల్లా కాంగ్రెస్ పార్టీలో విభేదాలు తారాస్థాయికి చేరుకున్నాయి. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జోక్యం చేసుకొని అందరికీ సమాన అవకాశాలు కల్పించకుంటే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి కష్టకాలం తప్పదని పార్టీ నాయకులు అభిప్రాయపడుతున్నారు. కేవలం కామారెడ్డి నియోజకవర్గానికి మాత్రమే పదవులు కేటాయిస్తే చూస్తూ ఊరుకునేది లేదని కాంగ్రెస్ పార్టీ ముగ్గురు ఎమ్మెల్యేల అనుచరులు హెచ్చరిస్తున్నారు

## ఘనంగా పోచమ్మ పండుగ.

ఎడపల్లి, అక్టోబర్ 20, సూర్య మేజర్ న్యూస్




ఎడపల్లి మండల కేంద్రంతో పాటు జానకంపేట గ్రామంలో పోచమ్మ వేడుకలను గ్రామస్తులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు పోచమ్మ బోనాలను గ్రామంలో ప్రధాన వీధుల గుండా ఊరేగింపుగా, గ్రామ దేవతల ఆలయాలకు డబ్బు చప్పుల మధ్య చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి ముక్కులు తీర్చుకున్నారు. అనంతరం గ్రామదేవతలకు జీవాలను బలి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు వ్యతిరేకి కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం.

రాజంపేట, అక్టోబర్ 20, సూర్య మేజర్ న్యూస్



రైతులకు గడిచిన వర్షకాలం రైతు బంధు డబ్బులు వేయమని ప్రభుత్వం తరపున వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో రైతులను మోసం చేస్తున్న సందర్భంగా భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పిలుపు మేరకు కామా రెడ్ మాజీ శాసనసభ్యులు గంప గోవర్ధన్, పార్టీ జిల్లా అద్యక్షులు యంకె ముజిబోద్దిన్ అదేశాల మేరకు పట్టణ బిరాఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం రాజంపేట చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది. ఇట్టి దిష్టిబొమ్మ దహన కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బలవంత రావు, రైతు బంద్ మండల కన్వీనర్ జుకంటి మోహన్ రెడ్డి, రాజంపేట పి సి సి చైర్మన్ అశోక్, రాజంపేట గ్రామ అధ్యక్షుడు చింతల స్వామి, చింతల శ్రీనివాస్, నాయకులు పాలుగోన్నారు.

## వైద్య చికిత్స కోసం ఆర్థిక సహాయం అందించిన కందగట్ల రాంచందర్.



ఎడపల్లి, అక్టోబర్ 20, సూర్య మేజర్ న్యూస్ : ఎడపల్లి మండలం ఎ ఆర్ పి క్యాంప్ నివాసి అయిన పాపగౌని వినోద్ గౌడ్ కూతురు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయంని బిజెపైయం మండల అధ్యక్షులు వెంకటేష్ మరియు రేషన్ డీలర్ మహబూబ్ లు మండల బిజెపి సీనియర్ నాయకులు కందగట్ల రాంచందర్ (అన్నాసేట్) దృష్టి కి తీసుకురాగా అందుకు తక్షణమే స్పందించి రూ,10000/- ఆర్థిక సహాయం అందించారు.

# బడుగు బలహీనుల ఐక్యతా రాగం..

- బలమైన అభ్యర్థుల కోసం అన్వేషణ..
- పటిష్టమైన ప్రణాళికతో ముందుకు..
- చాప కింద నీరులా ప్రచార ప్రవాహం.

( మొదటి పేజీ తరువాయి )

ప్రణాళిక అమలు అయ్యే విధంగా చర్యలు చేపట్టారు. గ్రామపంచాయతీ సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పిటిసి, మున్సిపాలిటీ, కార్పొరేషన్లలో పట్టు సాధించే దిశగా అడుగులు వేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలు మొదలుకొని జిల్లా స్థాయిల్లో అభ్యర్థులను ముందుగానే ఎంపిక చేసుకొని ఎన్నికల బరిలో దించేందుకు సమాయత్తమవుతున్నారు. దీనిలో భాగంగా నిజామాబాద్ జిల్లాలోని ఆర్మూర్ మున్సిపల్ పరిధిలో 36 వార్డులలో కౌన్సిలర్ అభ్యర్థుల కోసం కసరత్తు సాగుతోంది. పార్టీలకతీతంగా ఆయా వార్డులలో మంచి పేరు, పలుకుబడి ఉన్న వ్యక్తుల కోసం అన్వేషిస్తున్నట్లు సమాచారం. ఎన్నికల ప్రచారాన్ని ఏ విధంగా జరిగించాలి, పార్టీలతో నిమిత్తం లేకుండా ఓట్లు ఏ విధంగా రాబట్టుకోవాలి, స్వతంత్ర అభ్యర్థులుగా ప్రజల ముందుకు ఏ విధంగా తీసుకు వెళ్లాలి అనే కసరత్తు సాగుతున్నట్లు తెలుస్తోంది. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలను ఏకం చేయగలిగితే రాబోయే ఎన్నికలలో విజయ డంకా మ్రోగడం ఖాయమని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఊహించని రీతిలో చాప కింద నీరులా సాగుతున్న బీసీ ఐక్యత రాగం అధికార పార్టీ కాంగ్రెస్ తో పాటు బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు కనువిప్పు కలుగ నుందని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. ముందుగా రాష్ట్రస్థాయిలో సక్సెస్ అయితే జాతీయ స్థాయిలో సైతం దూసుకు పోవడానికి ప్రణాళికలను సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. ఏదేమైనప్పటికీ రాబోయే ఐదేళ్ల కాలంలో బడుగు బలహీన వర్గాలు రాజకీయాన్ని హస్తగతం చేసుకునే అవకాశాలు పుష్కలంగా కనిపిస్తున్నాయి. రాష్ట్రంలో మున్ముందు ఎలాంటి పరిస్థితులు జరగనున్నాయో వేచి చూడాల్సిందే.

## కుల గణన జరిగితే బలం పెరిగే అవకాశం...

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే కుల గణన చేపడితే బడుగు బలహీనుల బలం పెరిగే అవకాశం ఉంది. అదేవిధంగా రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, కార్పొరేషన్ చైర్మన్లు, మున్సిపల్ చైర్మన్లు, మండల అధ్యక్షులు, సర్పంచులు, జడ్పిటిసి, ఎంపిటిసి స్థానాలలో బీసీలకు సీట్లు పెరిగే అవకాశం ఉంటుంది.

# నేడు పోలీసుల అమరవీరుల దినోత్సవం



కవి, లెక్చరర్ ఉమాశేషారావు




సదాశివనగర్ అక్టోబర్ 20 సూర్య మేజర్ న్యూస్

ప్రపంచమంతా నిద్రపోయిన మేల్కొని ఉండే ఒకే ఒక్కడు పోలీస్. పండుగలను, పబ్బాల్ని, త్యాశించి ప్రజల కోసం జీవించి మరణించే పోలీసులకు మనమందరం కృతజ్ఞతా పూర్వకంగా ఉండాలి. వారిలో నూతనోత్తేజాన్నిస్ఫూర్తిని నింపడానికి అక్టోబర్ 21న పోలీసు అమర వీరుల దినం జరుపుతారు. 1959 చైనా దురాక్రమనను భారత సైన్యం సమర్థవంతంగా తిప్పి కొట్టిన రోజు. ఈ సమరం లో ఎంతోమందిసైనికులుఅమ రులయ్యారు. ఆరోజును పుర స్కరించుకుంటూ విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసు యోధుల త్యాగాలను స్మరించుకుందాం. దేశ సరిహద్దుల్లో సైని కుల అమరులైన రోజు ఇది 1959 అక్టోబర్ 21న లడక్ సరిహద్దుల్లో కాపలాగా ఉన్న పదిమంది సిఆర్పిఎఫ్ జవాన్లు చైనా సైన్యంతో విరోచితంగా పోరాడి ప్రాణాలర్పించారు.వా రి స్మృతి చిహ్నంగా జరుపుకుంటున్న ఈ అమరవీరుల సంస్మరణకు 64 ఏళ్లు. దేహంలో గుండె దేశం లోపల పోలీసులు గుండె వంటివారు. సమాజానికి ఆర్థికంగా వ్యక్తిగతంగా రక్షణ కల్పి స్తారు. ఇక్కడ ఒక విషయాన్ని మనం గమనిస్తే పోలీసు ఉద్యోగాల్లో బడుగు బలహీనషెడ్యూ ల్ కులాలు తెగల ప్రజలు కింది స్థాయి ఉద్యోగాల్లో పని చేస్తున్నారు. వామపక్ష తీవ్రవాదం సిద్ధాంత పరంగా సమాజ స్థా పనలో భాగంగా చట్ట రహితం గాజరుపుతున్నపోరులోఇరువురు మధ్యల జరుగుతున్న ఎన్కౌంటర్లలో పొట్ట తిప్పల కోసం పని చేసే పోలీసులు మరణిస్తున్నారు. వివిధ రక్షణ కొర కునిర్వహణలోగాయాలు, ప్రాణాలు కొల్పుతున్నారు. అధికా రుల ఒత్తిడి గంటలకు సంబం ధం లేకుండా చేసే వృత్తి వల్ల తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. ఈ ఒత్తిడి కారణంగాఅనారోగ్యసమస్యలు ఎదుర్కొంటున్నారు. పోలీసులు అందరినీ పరిగణలోకి తీసుకుంటే 80 శాతం మంది తలనొప్పి బిపి మధుమేహం మెడ వెన్నునొప్పి ఇలా ఏదో ఒక సమస్యతో బాధపడుతున్నట్లు అధికారిక లెక్కలే తెలుపుతున్నాయి. హెూంగార్డు, కానిస్టేబుల్,హెడ్ కానిస్టేబుల్ పరిస్థి తి మరీ దారుణం డ్యూటీకి వచ్చింది మొదలుతిరిగిఇంటికి వెళ్లేంతవరకు విరామం లేకుండా పనిచేయాల్సిందే. ట్రాఫిక్డ్యూటీలు నిర్వహించే సిబ్బంది కాలుష్యం వల్ల ఊపిరితిత్తుల సంబంధిత వ్యాధుల బారిన పడుతున్నారు. పోలీస్ సిబ్బందికి ముఖ్యంగా ట్రాఫిక్ సిబ్బందికి ప్రత్యేక వైద్యుల నియమించి ఎప్పటికప్పుడు చికిత్స అందించే విధానాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేయాలి. మనం ధైర్యంగా జీవిస్తున్నామంటే కేవలం పోలీ సులే ఫ్రెండ్లీ పోలీస్ ఏ కాదు వారి అవసరాలు పెరిగిన ధరల ను బట్టి వేతనాలు ఖచ్చితమైన పనిగంటలు సిబ్బంది కొరత లేకుండా ఎక్కువమంది నియమించాలి. విలువ కట్టలే నిసేవలందిస్తున్ననిజాయితీతో పని చేస్తున్న పోలీస్ సిబ్బందికి ఈ సమాజం ఎప్పుడు ఋణ పడి ఉ ంటుంది మరియుగౌరవిస్తుంది. పోలీస్ అమరవీరుల భౌతికంగా లేకున్నా ఎప్పుడు గుర్తుకు వస్తూనే ఉంటాయి.

# రైతు భరోసా, రుణమాఫీ వెంటనే అమలు చేయాలి..

## సీఎం దిష్టిబొమ్మ దహనం





**సదాశివనగర్ అక్టోబర్ 20 సూర్య మేజర్ న్యూస్**

రైతు భరోసా, రుణమాఫీ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు రైతులతో కలిసి నిరసన, ఆందోళనలు చేపట్టారు. రైతు భరోసా వచ్చే రబి సీజన్ నుంచి ఇస్తామన్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యలను నివసిస్తూ ఆందోళనకు దిగారు. సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. సీఎం డౌన్ డౌన్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 15వేల రూపాయలు రైతు భరోసా ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు రైతులను మోసం చేసిందని ఆరోపించారు. ప్రభుత్వ వెంటనే రైతులకు ఇచ్చిన హామీ మేరకు 15000 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ తూతు మంత్రంగా కొంత మంది రైతులకు చేసి చేతులు దులుపుకుందన్నారు. రుణమాఫీపై రైతులకు ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హామీలను నమ్మి మోసపోయారని గుర్తు చేశారు. రైతుల ఓట్లతో గద్దెనెక్కిన సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. రైతు భరోసాను ఎత్తివేసే కుట్రలో భాగంగా క్యాబినెట్ సబ్ కమిటీ కొత్త గైడ్లెన్స్ అంటూ డ్రామాలు చేస్తున్నారని కాంగ్రెస్ సర్కార్ కు రైతుల ఉసురు తగులుతుందని మండిపడ్డారు. ఇప్పటికైనా రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సదాశినినగర్ మండల మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు, సదాశివనగర్ గ్రామ మాజీ సర్పంచ్ బద్దం శ్రీనివాసరెడ్డి, సొసైటీ చైర్మన్ కమలాకర్ రావు, బారాస నాయకులు మర్కంటి బుచ్చయ్య, గడీల భాస్కర్, మాజీ సింగల్ విండో చైర్మన్ మంగ్యా నాయక్, మాజీ ఎంపీటీసీ మంగ్యా నాయక్, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన బిఆర్ఎస్





**నిజామాబాద్, అక్టోబర్ 20, సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా ఎగ్గొట్టడానికి నిరసనగా ఆదివారం ధర్నా చౌక్ లో కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టి బొమ్మను బిఆర్ ఎస్ దహనం చేశారు. ఈ సందర్భంగా పార్టీ నగర అధ్యక్షులు సిర్ప రాజు, మాజీ జడ్పీ చైర్మన్ దాదన్నగారి విటల్ రావు, మాజీ నుడా చైర్మన్ చామకూర ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ., అన్నదాతలకు కాంగ్రెస్ ఎన్నికలకు ముందు ఇచ్చిన విస్మరించిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు, రైతు భరోసా మర్చిపోయిందని తెలిపారు. పంటలు కోతకు వచ్చినా ఇంతవరకు పంటకు రైతు భరోసా ఇవ్వక పోవడం సిగ్గుచేటన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 6గ్యారంటీలను అట్టకెక్కించారని ఆరోపించారు. రైతు బంధును తుంగలో తొక్కి సగం మందికి మాత్రమే రైతు రుణమాఫీ చేయడం జరిగిందని విమర్శించారు. రైతు భరోసా ఇప్పటివరకు ఊసే లేదని అన్నారు. ప్రభుత్వంపై ప్రజల్లో తిరుగుబాటు మొదలవుతుందని అన్నారు. రైతుబంధు, రైతు భరోసా లేకుండానే సగం మందికి రుణమాఫీ ఇచ్చి చేతులు దులుపుకున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 100 రోజుల్లో 100శాతం రుణమాఫీ చేస్తానన్న మాటలు ఎక్కడికి పోయాయని రైతన్నలు మండిపడుతున్నారని అన్నారు. వెంటనే ఎన్నికల ముందు హామీనిచ్చిన 6గ్యారంటీలతో పాటు రైతుబంధు, రైతు భరోసా అందజేయాలనీ భారాస నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సత్యప్రకాశ్, సూదం రవిచందర్, దండు శేఖర్, ఎనగందుల మురళి, గంగామణి తదితరులు పాల్గొన్నారు.

## ఫోను పోగొట్టుకున్న బాధితుడికి సీఈఐఆర్ ద్వారా ఫోనును అందజేసిన మాచారెడ్డి ఎస్ఐ

**మాచారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, అక్టోబర్ 20**



పాల్వంచ మండలంలోని ఈసాయిపేట గ్రామానికి చెందిన తనుగొండ చంద్రం తండ్రి పెద్ద నరసయ్య అనే వ్యక్తి తన ఫోన్ పోగొట్టుకున్నట్టు మాచరెడ్డి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా మాచారెడ్డి ఎస్సై అనిల్ సీఈఐఆర్ ద్వారా ఫోను ను ట్రస్ చేసి ఆదివారం ఫిర్యాదుదారుడికి అప్పగించడం జరిగింది. ఎవరైనా తమ ఫోన్ ను పోగొట్టుకున్నట్టయితే నేరుగా పోలీస్ స్టేషన్ వచ్చి ఫిర్యాదు చేయాలని తెలిపారు.

## హసకొత్తూర్ గ్రామంలో ఘనంగా
# గ్రామ దేవత మైసమ్మ తల్లి పండుగ...

**కమ్మరపల్లి, అక్టోబర్ 20, సూర్య మేజర్ న్యూస్**





కమ్మర్పల్లి మండలం హసకొత్తూర్ గ్రామంలో కులదైవ మైసమ్మ తల్లి దేవతను మాల సంఘం మామిడి చెట్ల బాగు చేనుకు చెందిన సభ్యులు ఆదివారం రోజున మైసమ్మ పండగను ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. అందులో భాగంగా గ్రామంలో ఉన్నా ప్రతి కట్ట మైసమ్మ, చెరువు మైసమ్మ వద్ద పొచమ్మ వద్ద కొబ్బరికాయలు కొట్టి మొక్కలు సమర్పించారు. గ్రామంలోని అందరి పడి పంటలు బాగా పండాలని ప్రతి కుటుంబం ఆయు రారోగ్యాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చేను సంఘం అధ్యక్షులు మాజీ సర్పంచ్ బక్కూరి గోపి, సలహాదారులు మెట్పల్లి,రాజన్న మేకల గంగాధర్, చీటిమేలా గంగాధర్ బాలకిషన్, నర్సయ్య, మోదీని గంగాధర్ సభ్యులు మేకల ప్రభుదాస్,మురళీ, నవీన్, సత్యనారాయణ, శ్రీధర్, మురళీ, రమేష్, రంజిత్, అశోక్, దేవి శ్రీను, మూర్తి, క్రాంతి, రాకేష్, శ్రీనాథ్, దీపక్, దీక్షిత్, సూరజ్, శేఖర్ మాల సంఘం సభ్యులు పాల్గొన్నారు

# పాము కాటుతో మహిళ మృతి

**లింగంపేట్,అక్టోబర్ 20 సూర్య,మేజర్ న్యూస్**

పాము కాటుకు గురై వృద్ధురాలు మరణించిన సంఘటన లింగంపేట మండలంలోని ఐలపూర్ గ్రామంలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు స్థానిక ఎస్ఐ అరుణ్ తెలిపిన వివరాల ఈ విధంగా ఉన్నాయి. మల్లయ్యల గంగవ్వ(64) అనే వృద్ధురాలు గత పది రోజుల క్రితం తన తల్లి గారి గ్రామమైన ఎంద్రియల్ గ్రామానికి వెళ్లి ఈనెల 19 శనివారం రోజున తిరిగి ఐలాపూర్ గ్రామానికి వచిందన్నారు. తన ఇంటి తాళం తీసి లోపలికి పొగానే గుర్తుతెలియని పాము కుడిచేతుకు కాటు వేసిందన్నారు. పాము కాటు వేసిన వెంటనే వృద్ధురాలు గట్టిగా అరవడంతో గమనించిన చుట్టుపక్కల వారు వచ్చి వృద్ధురాలిని చూడగా పాము కాటు వేసిందని తెలుపడంతో ఆమె కుమారుడుకు సమాచారం ఇవ్వడంతో వృద్ధురాలి కుమారుడు రఘుపతి వచ్చి తల్లి గంగవ్వను కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో వృద్ధురాలిని పరీక్షించిన వైద్యుడు అప్పటికే గంగవ్వ మరణించారని తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై అరుణ్ తెలిపారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర గీత పని వాళ్ళ సంఘం దినోత్సవం

**కోటగిరి, సూర్య, అక్టోబర్ 20.**

కోటగిరి మండల కేంద్రంలో 67వ తెలంగాణ రాష్ట్ర గీత పని వాళ్ళ సంఘం దినోత్సవం సందర్భంగా ఆదివారం రోజున బస్టాండ్ ఆవరణలో తెలంగాణ రాష్ట్ర గీతా పని వాళ్ళ రాష్ట్ర కార్యదర్శి అంబాటి విటల్ గౌడ్ . జెండా ఆవిష్కరించడం జరిగింది, ఈ సందర్భంగా తను మాట్లాడుతూ 1957 లో గీత కార్మికుల హక్కుల సాధనకై తెలంగాణ సాయుధ పోరాట యోధులు కామ్రేడ్ ధర్మ బిక్షం వరంగల్ జిల్లా గార్ల గ్రామంలో అక్టోబర్ 20న తెలంగాణ రాష్ట్ర గీతా పని వాళ్ళ సంఘాన్ని స్థాపించిన మహానేత అని తెలిపినారు. గీతా పని వాళ్ళ సంఘం గీత కార్మికుల హక్కుల కోసం సహకార సంఘాలు టిఎఫ్టి లైసెన్సు వృత్తి రక్షణకై ఏర్పాటు చేయడం జరిగిందని, వారు ఎత్తిన జెండాను గీత కార్మికుల హక్కులకై ముందుకెళుతుందని , తెలిపినారు తెలంగాణ రాష్ట్ర గీతా పని వాళ్ళ సంఘం సాధించింది, వృత్తి పెన్షన్ అలాగే చెట్టుపై నుండి పడి మరణించిన వారికి ఎక్స్ గ్రేషియా మరియు వన పెంపకం అలాగే సొసైటీలకు ఐదు ఎకరాల భూమి సాధించిన ఘనత తెలంగాణ రాష్ట్ర గీతా పనివాళ్ల సంఘం అని గుర్తు చేసినారు. ప్రస్తుతం ఉన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం వృత్తి కార్మికులకు రక్షణ పరికరాలు ఇవ్వడం సంతోషకరమని రాబోయే రోజుల్లో మన హక్కుల సాధనకై సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో గీత పనివారి సంఘం మండల అధ్యక్షులు బి వెంకట్ గౌడ్, ప్రధాన కార్యదర్శి శ్రీధర్ గౌడ్, ఉపాధ్యక్షులు నరేష్ గౌడ్, డి పండరీ గౌడ్, మరియు టి గంగాధర్ గౌడ్, సాయ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# అన్ని హంగులతో అందుబాటులోకి ఏటీసీ కేంద్రాలు

## జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వెల్లడి





**నిజామాబాద్, అక్టోబర్ 20, సూర్య మేజర్ న్యూస్** : రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో ప్రతిష్టాత్మకంగా నెలకొల్పిన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లు అధునాతన హంగులతో అందుబాటులోకి రానున్నాయని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్రాలకు శాశ్వత భవన నిర్మాణాలు, శిక్షణ తరగతుల ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తున్నామని అన్నారు. ఏటీసీ లలో శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సత్వరమే ఉద్యోగ, ఉపాధి లభించేందుకు అనేక అవకాశాలు ఉన్నందున ప్రత్యేక ప్రాధాన్యత కనబరుస్తున్నట్టు తెలిపారు. టాటా టెక్నాలజీస్ లిమిటెడ్ కంపెనీ సహకారం, సమన్వయంతో యువతలో నైపుణ్యం పెంపొందించడం కోసం ఎన్ సివిటి ఆమోదించిన పరిశ్రమ 4.0 ట్రేడ్‌లలో నైపుణ్య కోర్సులను ప్రవేశపెట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థలలో అధునాతన సాంకేతిక కేంద్రాలను ఏర్పాటు చేస్తోందని అన్నారు. ఏటీసీలలో అధునాతన కోర్సులను పూర్తి చేసిన తర్వాత విద్యార్థులకు క్యాంపస్ డ్రైవ్ (క్యాంపస్ ప్లేస్‌మెంట్స్) నిర్వహించబడునని, డొమెస్టిక్ , మల్టీ-నేషనల్ కంపెనీల ద్వారా రిక్రూట్ చేయబడతారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలలో అప్రెంటిసిషిప్, ఉద్యోగ అవకాశాలను పొందవచ్చని, టాటా మోటార్స్, టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్, కిర్లోస్కర్, మహీంద్రా అండ్ మహీంద్రా, హెచ్ఏఎల్, లాక్‌హీడ్ మార్టిన్ యుఎస్ ఆధారిత కంపెనీ మొదలైన 100 కంటే ఎక్కువ కంపెనీలలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించవచ్చని తెలిపారు. అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో నూతనంగా ప్రవేశపెట్టిన కొత్త కోర్సులను, వాటిని నేర్చుకుంటే కలిగే ఉపయోగాలను ఈ సందర్భంగా కలెక్టర్ వివరించారు.

**మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ అండ్ ఆటోమేషన్** : కోర్సు కాల వ్యవధి 1సంవత్సరం వుంటుంది. ప్రతి ఏటీసీ సెంటర్ లో సీట్ల సంఖ్య 40 వరకు వున్నాయి. ఈ కోర్సు లో స్వయంచాలక తయారీ ప్రక్రియలు, నియంత్రణ వ్యవస్థలు, నాణ్యత నిర్వహణలో విద్యార్థులను నైపుణ్యంతో సన్నద్ధం చేయడం వంటివి ఉంటాయి. ప్రోగ్రామింగ్ లాంగ్వేజెస్ (పి ఎల్ సి సి ఎన్ సి ), పారిశ్రామిక ఆటోమేషన్ (సెన్సార్లు, యాక్చుయేటర్లు, నియంత్రణ వ్యవస్థలు), రోబోటిక్స్, మెకాట్రానిక్స్, ప్రోసెస్ కంట్రోల్ అండ్ మేనేజ్మెంట్, నాణ్యత నియంత్రణ, నిర్వహణ, ఎలక్ట్రికల్ %ఽ% ఎలక్ట్రానిక్స్, న్యూమాటిక్స్, హైడ్రాలిక్స్ లో తర్ఫీదు ఇస్తారు. ఈ కోర్సు నేరుచుకున్న వారు ఆటోమేషన్ టెక్నీషియన్, ప్రాసెస్ కంట్రోల్ ఇంజనీర్, తయారీ ఇంజనీర్, క్వాలిటీ కంట్రోల్ ఇన్స్పెక్టర్, రోబోటిక్స్ మెయింటెనెన్స్ టెక్నీషియన్, ఇండస్ట్రియల్ ఎలక్ట్రిషియన్, కంట్రోల్ సిస్టమ్ టెక్నీషియన్ గా స్థిరపడవచ్చు. ఆటోమోటివ్, ఏరోస్పేస్, ఫార్మాస్యూటికల్స్, ఫుడ్ ప్రాసెసింగ్, రసాయనాలు, టెక్స్ టైల్స్, చమురు, వాయువు పరిశ్రమలలో ఉద్యోగాలకు అవకాశం లభిస్తుంది.

**మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్ కోర్సు** : దీని కాల వ్యవధి 2 సంవత్సరాలు, సీట్ల సంఖ్య 24 చొప్పున ఉన్నాయి. ఈ కోర్సు లో ఎలక్ట్రిక్ వాహనాల నిర్వహణ, మరమ్మత్తు మరియు ట్రబుల్ షూటింగ్లో విద్యార్థులను నైపుణ్యంతో సన్నద్ధం చేయడం వంటివి వుంటాయి. ఎలక్ట్రిక్ వెహికల్ ఆర్కిటెక్చర్, బ్యాటరీ నిర్వహణ వ్యవస్థలు, ఎలక్ట్రిక్ మోటార్ నియంత్రణ, పవర్ ఎలక్ట్రానిక్స్, ఛార్జింగ్ సిస్టమ్స్, భద్రతా ప్రోటోకాల్స్, ట్రబుల్ షూటింగ్, నిర్వహణ వుంటాయి. ఈ కోర్సు నేర్చుకున్న వారు ఎలక్ట్రిక్ వెహికల్ టెక్నీషియన్ ఇ వి మెయింటెనెన్స్ ఇంజనీర్, బ్యాటరీ టెక్నీషియన్, ఛార్జింగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ స్పెషలిస్ట్, ఇ వి సర్వీస్ సెంటర్ మేనేజర్ వంటి ఉద్యోగాలు పొందవచ్చు. ఎలక్ట్రిక్ వెహికల్ తయారీ, ఇ వి సర్వీస్ సెంటర్లు, ఛార్జింగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రొవైడర్స్, ఆటోమోటివ్ పరిశోధన - అభివృద్ధి, పునరుత్పాదక ఇంధన రంగం వేగంగా అభివృద్ధి చెందుతున్న ఎలక్ట్రిక్ వాహనాల పరిశ్రమలలో అవకాశాలను కల్పిస్తుంది.

**బేసిక్ డిజైనర్ అండ్ వర్చువల్ వెరిఫైయర్ (మెకానికల్)** : ఈ కోర్సు కాల వ్యవధి 2 సంవత్సరాలు, సీట్ల సంఖ్య 24 చొప్పున ఉన్నాయి. కంప్యూటర్ ఎయిడెడ్ డిజైన్ సాఫ్ట్ వేర్ ను ఉపయోగించి మెకానికల్ డిజైన్, సిమ్యులేషన్, వెరిఫికేషన్లో విద్యార్థులను నైపుణ్యంతో సన్నద్ధం చేయడం జరుగుతుంది.

**మెకానికల్ డిజైన్ ఫండమెంటల్స్, సిఎడి సాఫ్ట్వేర్ (సాలిడ్వర్క్స్, ఆటోడెస్క్ ఇన్వెంటర్)**, సి ఎ ఇ సాఫ్ట్వేర్ మోడలింగ్ - అనుకరణ, వర్చువల్ ధృవీకరణ, డిజైన్ ఫర్ మ్యానుఫ్యాక్చురబిలిటీ, రేఖాగణిత డైమెన్షనింగ్, టాలరెన్సింగ్ వంటివి వుంటాయి. ఈ కోర్సు నేర్చుకున్న వారు మెకానికల్ డిజైన్ ఇంజనీర్, డిజైన్ వెరిఫికేషన్ ఇంజనీర్, వర్చువల్ టెస్టింగ్ ఇంజనీర్, ఉత్పత్తి అభివృద్ధి ఇంజనీర్, తయారీ ఇంజనీర్ వంటి వాటికి అర్హులు. ఆటోమోటివ్, ఏరోస్పేస్ , పారిశ్రామిక సామగ్రి, వినియోగ వస్తువులు, వైద్య పరికరాలు, శక్తి యుటిలిటీస్, నిర్మాణం వంటి పరిశ్రమలలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తోంది.

**ఆర్టిసన్ యూజింగ్ అడ్వాన్స్ టూల్** , కాలవ్యవధి 1 సంవత్సరం, సీట్ల సంఖ్య 20 చొప్పున ఉన్నాయి. ఈ కోర్సు లో వివిధ హస్తకళలు, ట్రేడ్లలో క్లిష్టమైన డిజైన్లు, నమూనాలు ఉత్పత్తులను రూపొందించడానికి అధునాతన సాధనాలు మరియు సాంకేతికతలను ఉపయోగించడంలో విద్యార్థులను నైపుణ్యంతో సన్నద్ధం చేయడం వంటివి ఉంటాయి. అధునాతన సాధనం నిర్వహణ, ప్రెసిషన్ క్రాఫ్టింగ్, ఫినిషింగ్ టెక్నిక్స్, డిజైన్ వివరణ, విజువలైజేషన్, మెటీరియల్ ఎంపిక, ప్రాసెసింగ్, భద్రతా ప్రోటోకాల్లు మరియు వర్క్ షాప్ నిర్వహణ, కంప్యూటర్ ఎయిడెడ్ డిజైన్ సాఫ్ట్వేర్, 3డీ ప్రింటింగ్, మోడలింగ్. మాస్టర్ క్రాఫ్ట్ మాన్, టూల్ అండ్ డై మేకర్, ప్రెసిషన్ ఇన్స్ట్రుమెంట్ మేకర్, జ్యువెలరీ డిజైనర్ అండ్ మేకర్, ఫర్నిచర్ మేకర్ అండ్ రిస్టోరర్, శిల్పి - మోడల్ మేకర్, ఉత్పత్తి డిజైనర్ వంటి ఉద్యోగాలకు అర్హులు. క్రాఫ్ట్, హస్తకళలు, ఆభరణాలు, వాచ్ మేకింగ్, ఫర్నిచర్, చెక్క పని, శిల్పం తయారీ, ప్రెసిషన్ ఇన్స్ట్రుమెంటేషన్, ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్, ఆటోమోటివ్ ఇండస్ట్రియల్ వంటి వాటిలో ఉద్యోగాలకు అవకాశాలను కల్పిస్తుంది.

**అడ్వాన్స్ సి ఎన్ సి మిషినింగ్ టెక్నీషియన్** ఈ కోర్సు కాల వ్యవధి 2 సంవత్సరాలు, సీట్ల సంఖ్య 24 చొప్పున ఉన్నాయి. ఈ కోర్సు లో వివిధ హస్తకళలు, ట్రేడ్లలో క్లిష్టమైన డిజైన్లు, నమూనాలు, ఉత్పత్తులను రూపొందించడానికి అధునాతన సాధనాలు, సాంకేతికతలను ఉపయోగించడంలో విద్యార్థులను నైపుణ్యంతో సన్నద్ధం చేయడం వంటివి ఉంటాయి. ఈ కోర్సు నేర్చుకున్న వారు మాస్టర్ క్రాఫ్ట్ మాన్, టూల్ అండ్ డై మేకర్, ప్రెసిషన్ ఇన్స్ట్రుమెంట్ మేకర్, జ్యువెలరీ డిజైనర్ అండ్ మేకర్, ఫర్నిచర్ మేకర్ అండ్ రిస్టోరర్ వంటి ఉద్యోగాలకు అర్హులు. పదవ తరగతి ఉత్తీర్ణులు అయిన వారు పై కోర్సులలో నేరుగా చేరవచ్చని కలెక్టర్ సూచించారు. తొలి విడతగా జిల్లాలోని నిజామాబాద్ ప్రభుత్వ బాలుర ఐటీఐ, బోధన్, కమ్మర్పల్లి ప్రభుత్వ ఐ.టీ.ఐలలో ఈ నెలాఖరు లోపు ఇంటర్వ్యూకు హాజరై ప్రవేశాలు పొందవచ్చని తెలిపారు.

## శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న బోధన్ సీఐ కుటుంబ దంపతులు.

**ఎడపల్లి, అక్టోబర్ 20, సూర్య మేజర్ న్యూస్**

ఎడపల్లి మండలంలోని జానకంపేట గ్రామంలో గల సుప్రసిద్ధిగాంచిన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయలో గల స్వామి వారిని ఆదివారం బోధన్ టౌన్ సిఐ వెంకటరమణ,వారి యొక్క కుటుంబ సమేతంగా వచ్చి స్వామి వారిని దర్శించుకోవడం జరిగినది.వారికి ఆలయ అర్చకులు స్వామి వారి శేష వస్త్రం సమర్పించి, తీర్థ ప్రసాదాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహణ అధికారి గింజపల్లి వేణు, ఆలయ సిబ్బంది రఘు తదితరులు ఉన్నారు.



## ఆదర్శం... ఆర్మూర్ జర్నలిస్టు కాలనీ..

### 66 వారాలకు చేరిన స్వచ్ఛభారత్.



**ఆర్మూర్ ప్రతినిధి, అక్టోబర్ 20 సూర్య మేజర్ న్యూస్.** : స్వచ్ఛ కాలనీ సమైక్య కాలనీ అనే నినాదంతో చేపట్టిన స్వచ్ఛ భారత్ కార్యక్రమం 66 వ వారానికి చేరింది. పట్టణంలోని జర్నలిస్టు కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం స్వచ్ఛ భారత్ నిర్వహించారు. కాలనీలోని ఎనిమిదవ వీధి మెయిన్ రోడ్డు కు ఇరువైపులా మొక్కలను గడ్డిని తొలగించారు. అనంతరం మురికి కాలువలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ జర్నలిస్ట్ కాలనీలో అపరిశుభ్రత తావు లేకుండా, కాలనీవాసులు రోగాల బారిన పడకుండా ఉండేందుకు స్వచ్ఛ భారత్ చేపట్టినట్లు తెలిపారు. నీరు నిల్వ ఉండడం వల్ల పిచ్చి మొక్కలు పెరిగి అపరి శుభ్రతకు కారణమవుతున్నాయని అన్నారు. దీంతో దోమలు ప్రబలి డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, చికెన్ గునియా లాంటి రోగాల బారిన పడే ప్రమాదం ఉన్నందున చర్యలు చేపట్టినట్లు తెలిపారు. కాలనీ అభివృద్ధి కమిటీ నిర్ణయం మేరకు కు ప్రతి ఆదివారం స్వచ్ఛ కాలనీ సమాఖ్య కాలనీ అనే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కాలనీ డెవలప్మెంట్ ప్రెసిడెంట్ జన్మదిన సందర్భంగా ఆయనకు పూలమాలలు వేసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్ టి కుమార్, సత్యనారాయణ గౌడ్, కొక్కెర భూమన్న, కొంత రాజు, ఎర్ర భూమయ్య, అందాపూర్ సాయన్న, రవి, గణేష్, జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ సంస్థ చైర్మన్ కు ఘన స్వాగతం పలికిన నాయకులు

**బిక్నూర్, అక్టోబర్ 20, సూర్య మేజార్ న్యూస్**



జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా నియమితులైన మండలంలోని రామేశ్వర్ పల్లికి చెందిన మద్ది చంద్రకాంత్ రెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమం జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్వగ్రామం నుండి మండల కేంద్రం మీదుగా కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీ ర్యాలీ నిర్వహించి స్థానిక టోల్ ప్లాజా వద్ద ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు గజమాలతో ఆయనను సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమ్ రెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు అందె దయాకర్ రెడ్డి, రామేశ్వర్ పల్లి గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మద్ది సూర్యకాంత్ రెడ్డి, ఏనుగు శ్రీనివాసరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమేష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జనరల్ సెక్రెటరీ చేపూరి రాజు మండలంలోని అన్ని గ్రామాల పార్టీ అధ్యక్షులు, నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వాగతం పలికారు.

## కామారెడ్డిలో కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 20, సూర్య మేజర్ న్యూస్**





రైతులకు గడిచిన వర్షకాలం రైతు బంధు డబ్బులు వేయమని నిన్న వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో రైతులను మోసం చేస్తున్న సందర్భంగా భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పిలుపు మేరకు కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు యంకె ముజిబోద్దీన్ ఆదేశాల మేరకు పట్టణ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని నిజాంసాగర్ చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది. ఈ దిష్టిబొమ్మ దహన కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జూకంటి ప్రభాకర్ రెడ్డి, గట్టగోని గోపిగౌడ్, కౌన్సిలర్లు గెరిగంటి లక్ష్మీనారాయణ, నజీరోద్దీన్, కృష్ణాజిరావు, కాసర్ల స్వామి, కుంబాల రవియాదవ్, బల్వంత్ రావు, భానుప్రసాద్, మల్లేష్ యాదవ్, సుమిత్రా ఆనంద్, గంగాధర్, దుబ్బాక ప్రసాద్, లద్దూరి కృష్ణ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## నాగిరెడ్డి పేట్ లో బీఆర్ ఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో.

### నాగిరెడ్డి పేటలో ప్రధాన రహదారి పై రాస్తా రోకో చేస్తున్న బీఆర్ ఎస్ నాయకులు.

**నాగిరెడ్డిపేట్, అక్టోబర్ 20, సూర్య మేజర్ న్యూస్:**



రైతు భరోసాను రైతులకు వెంటనే ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివారం నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలో మండల బీఆర్ ఎస్ నాయకులు రాస్తా రోకో చేశారు. పార్టీ అదిష్టానం ఆదేశాల మేరకు హైదరాబాద్ – బోధన్ ప్రధాన రహదారిపై బీఆర్ఎస్ నాయకులు రాస్తారోకో జరిపారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లోఎన్నో హామీలను ఇచ్చి అధికారం చేజిక్కించుకుందని వారు విమర్శించారు. రైతులకు ఖరీఫ్ సీజన్ కు గాను రైతు భరోసా ను ఇవ్వాల్సి ఉండగా, ఇవ్వకుండ రైతులకు మోసం చేస్తున్నదని వారు విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బీఆర్ ఎస్ నాయకులు నినాదాలు చేశారు. బీఆర్ ఎస్ నాయకులు ధర్నా చేస్తున్న విషయాన్ని తెలుసుకున్న స్థానిక ఎస్సై మల్లారెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని బీఆర్ఎస్ నాయకులకు నచ్చజెప్పడంతో వారు తమ రాస్తారోకోను విరమించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ జడ్పీటీసీ మనోహర్ రెడ్డి, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సిద్దయ్య, మండల ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షులు మోతె శ్రీనివాస్, మండల సర్పంచ్ ల ఫోరం మాజీ అధ్యక్షులు కృష్ణ, మండల నాయకులు యాదగిరి,సంతోష్ గౌడ్,నారాయణ, హన్మంత్ రెడ్డి, రాజిరెడ్డి, శ్రీనివాస్ ,బాబురావు, ఎం డీ. ఫరీద్, లక్ష్మికాంతం, తదిరతరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి



**గాంధారి, సూర్య మేజర్ న్యూస్, అక్టోబర్ 20 :** రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందిన ఘటన గాంధారి మండల కేంద్రంలో ఆదివారం చోటుచేసుకుంది. ఎస్ఐ ఆంజనేయులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నాగ్లూర్ గ్రామానికి చెందిన భాస్కర్ రావు (42) గాంధారి గ్రామ శివారులో తన ద్విచక్ర వాహనం పై వస్తుండగా పద్మాజివాడి ఎక్స్ రోడ్ నుండి గాంధారి వైపు వస్తున్న లారీ వెనుక నుండి ఢీ కొట్టింది. ఆ ప్రమాదంలో భాస్కర్ రావు తలకు తీవ్ర గాయం కావడంతో సంఘటన స్థలంలోనే మృతి చెందాడని ఎస్ఐ తెలిపారు. మృతుని భార్య లీలావతి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించినట్లు తెలిపారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**మాక్లూర్, అక్టోబర్ 20, సూర్య మేజర్ న్యూస్**

మాక్లూర్ ఉన్నత పాఠశాలలో 1999–2000 లో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా ఒకచోట చేరి గత అనుభవాలు నెమరు వేసుకున్నారు. 25 సంవత్సరాల తర్వాత కలుసుకున్న వారంతా ఒకరినొకరు పలకరించుకొని వారి జీవన స్థితిగతులు పంచుకొని రోజంతా ఆనందంగా గడిపారు. అనంతరం ఉపాధ్యాయులకు పూర్వ విద్యార్థులు సన్మాన కార్యక్రమం నిర్వహించారు.



## ఎమ్మెల్సీ అభ్యర్థికి వినతి పత్రం అందజేసిన తపస్

### జిల్లా అధ్యక్షులు పులగం రాఘవరెడ్డి

**కామారెడ్డి, సూర్య మెజార్ న్యూస్, అక్టోబర్ 20**




తపస్ రాష్ట్ర కార్యవర్గం సమావేశం ఆదివారం అగస్త్య ఇంటర్ నేషనల్ లో హైదర్ నగర్ హైదరాబాదులో జరిగింది. ఈ సందర్భంగా తపస్ కామారెడ్డి జిల్లా శాఖ తరపున ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఏబీఎన్ రెడ్డి కివినతి పత్రాన్ని అందజేసి ప్రభుత్వంతో ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తపస్ జిల్లా అధ్యక్షులు పులగం రాఘవరెడ్డి ఆయనను కోరారు. జులై 2022 నుండి ఇప్పటివరకు మంజూరు కానీ ఐదు డిఏలు ఈ పి ఆర్ లో పెండింగ్ బిల్స్ మంజూరు చేయించాలని కోరారు. జి వో 317 జీవో ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలని అన్నారు. సిపిఎస్ విధానం రద్దు చేసి ఓ పి ఎస్ విధానాన్ని అమలు చేయాలని సర్వ శిక్ష అభియాన్ లో పనిచేస్తున్న ఉద్యోగులకు కేజీబీవీ కనీస వేతనాలు ఎం.టి .ఎస్ అందించాలన్నారు. మోడల్ స్కూల్ లో పనిచేస్తున్న ఉపాధ్యాయులందరికీ పదోన్నతులు జీరో వన్ జీరో పద్దు ద్వారా వేతనాలు అవర్ బేస్ట్ ఉపాధ్యాయుల వేతనాలు వెంటనే విడుదల చేయాలని కోరారు. వివిధ గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించడానికి ప్రభుత్వానికి విన్నవించాలని కామారెడ్డి తపస్ జిల్లా అధ్యక్షులు రాఘవరెడ్డి, ప్రధాన కార్యదర్శి భువనేకర్, సంతోష్, రాష్ట్ర బాధ్యులు మేక రామ చందర్ కోరారు.

## మంత్రి తుమ్మల దిష్టిబొమ్మ దహనం చేసిన బిఆర్ఎస్ నేతలు

**బిక్నూర్, అక్టోబర్ 20, సూర్య మెజార్ న్యూస్**



కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు రైతులకు మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని, బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు ఆరోపించారు. ఆదివారం మండల కేంద్రంలోని స్థానిక సినిమా టాకీస్ చౌరస్తా వద్ద వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దిష్టిబొమ్మను పార్టీ నాయకులు దహనం చేశారు. వర్షాకాలం పంటలు ముగుస్తున్న పెట్టుబడి సహాయం కింద రైతులకు ఇస్తామన్న రైతు భరోసా ఇవ్వకపోవడాన్ని నిరసిస్తూ బిఆర్ఎస్ శ్రేణులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, రామేశ్వర్ పల్లి సొసైటీ చైర్మన్ భూమి రెడ్డి, అంతంపల్లి సొసైటీ చైర్మన్ వెంకట్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ గుడిసె యాదగిరి, మాజీ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు దాయారి సాయి రెడ్డి,అత్తిలి శ్రీనివాస్, అందె మహేందర్ రెడ్డి, తునికి వేణు, బోండ్ల రామచంద్రం, కోడూరి సాయ గౌడ్, సరస్వతి ప్రభాకర్, బోడ నరేష్, పార్టీ పట్టణ అధ్యక్షుడు అంబాల్ల మల్లేశం, నాయకులు పైథారి స్వామి, బంగ్లా రాజిరెడ్డి, పోతిరెడ్డి, బసవయ్య, రాజయ్య మండలంలోని అన్ని గ్రామాల పార్టీ అధ్యక్షులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ముదిరాజ్ యూత్ జిల్లా అధ్యక్షుడిగా బాలు

**ఆర్మూర్ ప్రతినిధి, అక్టోబర్ 20 సూర్య మేజర్ న్యూస్**

ముదిరాజ్ మహాసభ యువజన జిల్లా అధ్యక్షుడిగా ఆర్మూర్ పట్టణానికి చెందిన మందుల బాలు నియమితులయ్యారు. ఈ సందర్భంగా మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ నియామక పత్రాన్ని అందజేశారు. తెలంగాణ ముదిరాజ్ మహాసభలో నిజామాబాద్ కార్యదర్శిగా మందుల పోశెట్టి ని సైతం నియమించారు. జిల్లా అధ్యక్షుడు



నర్సింగ్ ముదిరాజ్ సమక్షంలో ముదిరాజ్ పెద్దలు బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధికార ప్రతినిధి జెస్సు అనిల్ మాట్లాడుతూ మందుల బాలు ను నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. మరెన్నో పదవులు చేపట్టాలని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి పులి యుగంధర్, ఉపాధ్యక్షుడు దొండి ప్రకాష్, భాశెట్టి రాజ్ కుమార్, దక్షిణామూర్తి, శ్రీకాంత్ చారి తదితరులు పాల్గొన్నారు.

# వసతి గృహ విద్యార్థులకు బెడ్ షీట్స్ పంపిణీ

**బిక్నూర్, అక్టోబర్ 20, సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలోని స్థానిక బీసీ బాలుర వసతి గృహంలో ఆదివారం విద్యార్థులకు బెడ్ షీట్స్, కార్పెట్స్ ను బీసీ వెల్ఫేర్ అధికారిని సునీత పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం శీతాకాలం



ప్రారంభమైన నేపథ్యంలో ప్రభుత్వం నుండి మంజూరైన బెడ్ షీట్స్ ను విద్యార్థులకు అందజేశారు. వసతి గృహ విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు చేపట్టినట్లు ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో బీసీ బాలుర వసతి గృహ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయి

**మాక్లూర్, అక్టోబర్ 20, సూర్య మేజర్ న్యూస్**





కాంగ్రెస్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని మాజీ ఎమ్మెల్యే, జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి జీవన్ రెడ్డి అన్నారు. మాక్లూర్ మండలం మాణిక్ భండారు వద్ద ఆదివారం కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఆయన మాట్లాడుతూ రైతులకు ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు.వెంటనే రైతు భరోసా అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పి చైర్మెన్ విఠల్ రావు, మాజీ ఎంపీపీ ప్రభాకర్, గోపు రంజిత్ కుమార్, సుక్కి సుధాకర్, భోజన్న, లింగన్న, నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో పలు గ్రామాలలో బోనాల పండుగ

**రెంజల్, అక్టోబర్ 20, సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని బాగేపల్లి, కూనేపల్లి, కల్యాపూర్, తాడిబిలోలి గ్రామాలలో ఆదివారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. గ్రామ సాంప్రదాయం మేరకు ప్రతి సంవత్సరం గ్రామ దేవతలైనటువంటి అమ్మవార్లకు పూజ కార్యక్రమాలతో పాటు, నైవేద్యాలను సమర్పించి, బోనాలను తీసి ఊరేగింపు



చేపట్టి, ఏటలను బలి చేపడుతారు. గ్రామాలలో పాడిపంట సమృద్ధిగా ఉండాలని, గ్రామంలోని ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కోరుతూ బోనాలు తీయడం జరుగుతుందని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామాలలోని పెద్దలు, అభివృద్ధి కమిటీ నిర్వాహకులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు అండగా పిఆర్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులగం దామోదర్ రెడ్డి ఘనంగా సన్మానం

**కామారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, అక్టోబర్ 20**





పి ఆర్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పులగం దామోదర్ రెడ్డి మొదటిసారిగా జిల్లాకు విచ్చేసిన సందర్భంగా స్థానిక ఈఎస్ఆర్ గార్డెన్ లో ఉపాధ్యాయులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు నాకు అండగా ఉన్నప్పటికీ నేను రాష్ట్రానికి ప్రధాన కార్యదర్శి అయినప్పటికీ జిల్లా ఉపాధ్యాయులు అందరికీ అందుబాటులో ఉండి సేవలు అందజేస్తానని తెలిపారు. జిల్లా ఉపాధ్యాయులందరికీ రుణపడి ఉంటానని అన్నారు. రాబోయే టీచర్ ఎమ్మెల్సీ కరీంనగర్ నియోజకవర్గ అభ్యర్థిగా వంగ మహేందర్ రెడ్డి పిఆర్టియు అభ్యర్థిగా ఆయనను గెలిపించాలని కోరారు. అనంతరంవంగ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలపై తనకు పూర్తిస్థాయిలో అవగాహన ఉందని ఉందన్నారు. ఉపాధ్యాయులతో కలిసి సేవా కార్యక్రమాలు అందించడమే కాకుండా తాను పనిచేసిన పాఠశాలలో చదువుకున్న పాఠశాల విద్యార్థుల యొక్క అభివృద్ధికి పలు కార్యక్రమాలుచేశాను.ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపించి ఉపాధ్యాయులకు మరింత సేవ చేసే అవకాశం కల్పించాలని ఆయన కోరారు. మోహన్ రెడ్డి మాట్లాడుతూ నేను ఉపాధ్యాయులకు ఎన్నో సమస్యలు సాధించి పెట్టానని ప్రస్తుతం సమస్యల సాధనకై కృషి చేస్తానని ఈ సందర్భంగా దామోదర్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పి ఆర్ టి యు అధ్యక్షులు కుషాల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్ట శ్రీనివాస్ రెడ్డి, చెన్న కేశవ రెడ్డి, వెంకట్ రెడ్డి, వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, జిల్లా మండల రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శిలు కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మెట్ల బావిని సందర్శించిన రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ రియాజ్

**లింగంపేట్, అక్టోబర్ 20, సూర్య మేజర్ న్యూస్**

లింగంపేట్ మండల కేంద్రంలోని చారిత్రక కట్టడమైనటువంటి నాగన్న మెట్ల బావిని ఆదివారం తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ రియాజ్ సందర్శించారు.మెట్ల బావి అందాలను కట్టడం తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగన్న మెట్ల బావిని పునర్నిర్మించడం చాలా గొప్ప విషయం అన్నారు. చారిత్రక కట్టడమైన మెట్ల



బావిని మండల ప్రజలు కాపాడుకోవాలని అన్నారు. వీరి వెంట ఆయన మిత్ర బృందం జాతీయ బీసీ సంక్షేమ రసంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు కామిని సుదర్శన్,కామారెడ్డి జిల్లా అధ్యక్షులు చింతల శంకర్,బిట్ల సురేందర్, ఎల్ బాబు, నర్సింగ్ రావు,కమురుద్దీన్,అమృత్, సాయిలు,నాగరాజు,రాజు తదితరులు ఉన్నారు.

# నూతన ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం

**రెంజల్, అక్టోబర్ 20, సూర్య మేజర్ న్యూస్**

ఇటీవల నూతన ఉపాధ్యాయుల కొలువులు సాధించడంతో గ్రామానికి చెందిన ముగ్గురి ఉపాధ్యాయులను తాజా మాజీ సర్పంచ్ వికార్ పాషా ఘనంగా సన్మానం చేపట్టారు. ఆదివారం రెంజల్ మండలంలోని సాటాపూర్ గ్రామాల్లో ఇటీవల డీఎస్సీ ఫలితాలలో గ్రామానికి చెందిన ముగ్గురు ఉపాధ్యాయులుగా కొలవులను పొందడంతో వారిని పూలమాల, శాలువలతో ఘనంగా సన్మానించారు. గ్రామానికి చెందిన బాలకృష్ణ (ఎస్జీటి), ఉమేరా ఫాతిమా (ఎస్జీటి) గా, అహ్మద్ పాషా (పిఈటి) లు కొలువులను సాధించారు. జిల్లాలో ఉత్తమమైన



ర్యాంకులను సాధించడంతో , వారు ఉపాధ్యాయ వృత్తి పొందడం ఎంతో గర్వకారణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ హైమద్, గ్రామస్తులు హాజీ ఖాన్, భూమేష్, రఫీ ఖాన్, సంతోష్ ,సురేష్, నరేష్, ఆసిఫ్, గిరి, ప్రసాద్, జలీల్, గంగాధర్, రఫిక్ తదితరులు ఉన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**మాక్లూర్, అక్టోబర్ 20, సూర్య మేజర్ న్యూస్ :** మాక్లూర్ ఉన్నత పాఠశాలలో 1999-2000 లో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా ఒకచోట చేరి గత అనుభవాలు నెమరు వేసుకున్నారు. 25



సంవత్సరాల తర్వాత కలుసుకున్న వారంతా ఒకరినొకరు పలకరించుకోని వారి జీవన స్థితిగతులు పంచుకొని రోజంతా ఆనందంగా గడిపారు. అనంతరం ఉపాధ్యాయులకు పూర్వ విద్యార్థులు సన్మాన కార్యక్రమం నిర్వహించారు.

# టిఆర్ఎస్ నాయకుని ఆరోపణలను ఖండిస్తున్నాం - బెస్తచంద్రం

**రాజంపేట, అక్టోబర్ 20, సూర్య మేజర్ న్యూస్**

రాజంపేట గ్రామ అధ్యక్షులు బెస్త చంద్రం ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ టిఆర్ఎస్ నాయకుడు అందాల రమేష్ చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తూ పత్రికలో వచ్చిన వార్తలపై వివరణ ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ, "టిఆర్ఎస్ ప్రభుత్వంలో అనేక అవకతవకలు, అవినీతి జరిగిందని సాక్ష్యాలతో చెప్పగలమని" తెలిపారు.

**టిఆర్ఎస్ నేత పై తీవ్ర విమర్శలు..**

బెస్త చంద్రం మాట్లాడుతూ, "అందాల రమేష్, నువ్వు మా ప్రభుత్వం మీద విమర్శలు చేయడానికి నైతిక హక్కు లేదు. గతంలో నీ కాళ్ళుపడిన అవినీతి పద్ధతుల గురించి ప్రజలు సరిగ్గా తెలుసు. నీ గత రికార్డ్ని చూస్తే గ్రామంలో కబ్జాలు చేయడం, హత్య కేసుల్లో ముడుపులు తీసుకోవడం వంటి చర్యల్లో పాల్పడినట్లు మాకు తెలిసిన సమాచారం ఉంది. నీకు ఉన్న క్రైమ్ చిట్టా మొత్తం మా దగ్గర ఉంది. నీవు చేస్తున్న ఆరోపణలు దయ్యాలు వేదాలు వల్లించినట్టు వుంటాయి. నిజానికి నువ్వే అవినీతికి ప్రధాన కారణవు" అని మండిపడ్డారు.

**రైతు వేదిక నిర్మాణంలో అవినీతి:**

"రైతు వేదిక నిర్మాణం విషయంలో నీవు ఎంచుకున్న మార్గం పూర్తిగా అవినీతి పూరితమైంది. నిర్మాణంలో అదనంగా ఎస్టిమేషన్ చేసి డబ్బులు దొబ్బుకునేందుకు ప్రయత్నించావు. నిర్మాణ పనులు మరింత పెడదిడిగా చేసి, ప్రజల నిధులను దుర్వినియోగం చేసావు. రైతుల కోసం చేయాల్సిన పనుల్లో కూడా అవినీతి చేసేంత వరకు దిగజారిపోయిన నువ్వు, ఇప్పుడు మేము తీసుకుంటున్న మంచి చర్యలను విమర్శించడం సిగ్గుచేటు" అని అన్నారు.

**బీఆర్ఎస్ నాయకుల నియామకాలు..**

"గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం రైతు కమిటీలను నియమించేటప్పుడు ఎలాంటి ప్రజా సభలు పెట్టకపోవడం, గ్రామస్థులను నామినేట్ చేయడం పూర్తిగా వివక్షపూరిత చర్యలు. అప్పుడు నువ్వు చేస్తున్న అక్రమాలను గ్రామస్థులు చూసారు. కానీ ఇప్పుడు మాకు ప్రజలు అధికారం ఇచ్చి పాలన చేపట్టే అవకాశం ఇచ్చారు. మేము రైతులకు సుశక్తంగా సహాయం చేసేందుకు కంకణబద్ధులం" అని బెస్త చంద్రం స్పష్టం చేశారు.

**రుణమాఫీ పై వివరణ:**

"గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకున్న రుణమాఫీ కార్యక్రమం పూర్తిగా సరిగా అమలుకాక, రైతులు తీవ్రంగా నష్టపోయారు. అప్పటి రుణమాఫీ రైతుల సమస్యలను పరిష్కరించకపోయినా, ఇప్పటి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అందించిన రుణమాఫీ మాత్రం సమర్థంగా అమలు జరుగుతోంది. ఒక్క దఫాలోనే రూ.2 లక్షల రుణమాఫీ పూర్తి చేయబడింది. మిగిలిన రైతులకు డిసెంబర్లో పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయనున్నామని మన వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించారు," అని ఆయన అన్నారు.

**ప్రభుత్వ సంక్షేమ పథకాలు:**

"ప్రస్తుత ప్రభుత్వం రైతులకు వివిధ సంక్షేమ కార్యక్రమాలు అందిస్తోంది. రైతు బంధు పథకం కింద త్వరలోనే నిధులు విడుదల చేయబడతాయని ప్రభుత్వం హామీ ఇచ్చింది. అంతేకాక, 'గ్రామ గృహజ్యోతి' పథకం కింద గ్రామాల్లో ఉచిత విద్యుత్ సరఫరా, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,



ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఇందిరా గృహాలు వంటి పథకాలు అమలు చేస్తోంది. ఇవన్నీ చూస్తున్న టిఆర్ఎస్ నాయకులు రాజకీయంగా దిగజారిపోతూ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని' ఆయన అన్నారు.

**టిఆర్ఎస్ నాయకుల డ్రామాలు..**

"టిఆర్ఎస్ నాయకులు గడచిన కాలంలో ప్రజలను మోసం చేసి, వారిని పాలించి, ఇప్పుడు మమ్మల్ని విమర్శించడం చాలా దారుణం. నువ్వు చేస్తున్న డ్రామాలు గ్రామస్థులందరికీ తెలిసిందే. ఇకముందు ఇలాంటి తప్పుడు ఆరోపణలు చేస్తే, నువ్వు తగిన గుణపాఠం నేర్చుకుంటావు" అని బెస్త చంద్రం హెచ్చరించారు.

**కిసాన్ సెల్, యువజన సంఘం ప్రతినిధుల మద్దతు:**

ఈ సమావేశంలో యువజన సంఘం అధ్యక్షుడు ఇమ్రాన్ అలీ, కిసాన్ సెల్ అధ్యక్షుడు సురేష్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొలుపుల బాలరాజు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ, "ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కోసం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు ప్రజల మన్ననలు పొందుతున్నాయి. పలు ఆరోగ్యకరమైన పథకాలు అమలు చేస్తుండటం ప్రజలకు సంక్షేమం చేకూర్చే విధంగా ఉందని" పేర్కొన్నారు.

**ప్రతిపక్షాల తప్పుడు ఆరోపణలను నిరాకరించిన నేతలు:**

ఈ పత్రిక విలేకరుల సమావేశంలో పలువురు ప్రతినిధులు టిఆర్ఎస్ నాయకుడి చేసిన తప్పుడు ఆరోపణలను ఖండిస్తూ, బెస్త చంద్రం నేతృత్వంలో తీసుకువస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు చూస్తున్నారని తెలిపారు. "గ్రామ ప్రజల హక్కులను పరిరక్షించేందుకు, వారి సంక్షేమానికి మా ప్రభుత్వ కట్టుబాట్లు సుస్పష్టంగా ఉంటాయి" అని వారు అన్నారు.

**హెచ్చరికలు:**

టిఆర్ఎస్ నాయకుడికి హెచ్చరికలు జారీ చేస్తూ, "ఇకముందు ఇలాంటి తప్పుడు ఆరోపణలు చేసి, ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తే, నీకు తగిన బుద్ధి చెప్పడం తప్పదు. నీవు చేసే అవినీతికి చరమగీతం పలికించడానికి మేము సిద్ధంగా ఉన్నాం. నీవు ఎంతగానో కష్టపడినప్పటికీ, ప్రజలు నీను తిరస్కరిస్తారు. మాకు ప్రజల మద్దతు ఉంది, మేము ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించేందుకు శ్రమిస్తున్నాం," అని ముగించారు..

## వరి కొనుగోలు కేంద్రలు ప్రారంభం

**మాక్లూర్, అక్టోబర్ 20, సూర్య మేజర్ న్యూస్**

మాక్లూర్ సహకార సంఘం పరిధిలోని చిక్లి, వల్లభపుర్, గొట్టుముక్కల, ముల్లంగి, గుంజిలి, దర్మోర గ్రామలలో విండో ఛైర్మెన్ బూరోల్ల అశోక్ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలను ఆదివారం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కోసం అహర్నిశలు కృషి చేస్తుందని అధికారంలోకి వచ్చిన 10 నెలల కాలంలోనే 22 లక్షల మంది రైతులకు 18 వేల కోట్ల రుణాలు మాఫీ చేసిందని, సాంకేతిక కారణాలతో నిలిచిపోయిన మిగిలిన 25 లక్షల మంది రైతులకు 13 వేల కోట్లు త్వరలోనే మాఫీ చేస్తుందని, ఈ ఖరీఫ్ సీజను లో రైతులు పండించిన సన్న వడ్ల ధాన్యానికి 500 రూపాయల బోనస్ ఇస్తుందని, కాబట్టి రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను సహకార సంఘాలలో విక్రయించాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో విండో డైరెక్టర్లు దయాకర్ రావు, గోపు లక్ష్మి, కాంగ్రెస్ నాయకులు భరత్, విఠల్, భోజన్న, షబ్బీర్, అరుణ్, రైతులు ప్రసాద్, పల్లెన్న, శేఖర్, బొజన్న, శ్రీధర్, సురేశ్, తదితరులు పాల్గొన్నారు.



## రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### - రైతు భరోసాకు నిరసనగా ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దహనం

### - బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దివిటి రమేష్





**లింగంపేట్, అక్టోబర్ 20, సూర్య మేజర్ న్యూస్ :** రైతులకు ఇవ్వాల్సిన వర్షాకాలం రైతు భరోసా కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వకపోవడంపై కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకు నిరసనగా ఆదివారం లింగంపేట్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దివిటి రమేష్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దహనం చేశారు.వానకాలం రైతు భరోసాను పోయినట్లేనని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల చేసిన ప్రకటన తీరుకు నిరసనగా ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులను మోసం చేసిన ఏ ప్రభుత్వం చరిత్రలో బాగుపడ్డ దాఖలు లేదని ప్రభుత్వ తీరుపై మండి పడ్డారు. వానకాలం రైతు భరోసాను ఎగ కొట్టటం రాష్ట్ర రైతాంగాని మోసం చేయడమేనని ప్రభుత్వ తీరుపై అసహనం వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు గుర్తు లేవా? ఏటా ఎకరాకు 15 వేలు ఇస్తామని చెప్పిన మాటలు ఎటువాయే అని ధ్వజమెత్తారు. కౌలు రైతులకు రైతు భరోసా పై కార్యాచరణ ఏది,గత యాసంగి రైతుబంధు పూర్తిగా ఇవ్వలేదని పేర్కొన్నారు. వానకాలం పంటకు పెట్టుబడి సాయం ఇయాల్సిన రుణాలు 31 వేల కోట్లు ఏమాయే అని అన్నారు.వానాకాలం రైతు భరోసాను తక్షణమే రైతుల ఖాతాలో జమ చేయాలని రైతుల తరపున బిఆర్ఎస్ పార్టీ నుండి ప్రభుత్వానికి ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ముదాం సాయిలు, బొల్లు శ్రీకాంత్, బండారి రాజశేఖర్ రెడ్డి, రాములు, మైపాల్ రెడ్డి, నర్సింలు, గుండ బాల్ కిషన్, లక్ష్మణ్, వెంకటి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా పై భగ్గుమన్న బారాసా నాయకులు.

### సిఎం దిష్టిబొమ్మ దహనం.

ఎల్లారెడ్డి అక్టోబర్ 20సూర్య మేజర్ న్యూస్




కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇస్తానన్న రైతు భరోసా పై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేసిన ప్రకటనపై భారాసా శ్రేణులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు ఆదివారం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని స్థానిక ధర్నా చౌక్ ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు ఈ సందర్భంగా భారాసా పట్టణ అధ్యక్షుడు ఆదిమూలం సతీష్ గుప్తా, మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో రైతులకు రైతు భరోసా కింద ప్రతి రైతుకు ఎకరాకు 15000 వేలు ఇస్తామని హామీ ఇచ్చారు , కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి పది నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు ఏ రైతుకు కూడా ఎకరాకు పదిహేను వేలు ఇవ్వలేదని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు , శనివారం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా పై త్వరలోనే సబ్ కమిటీ ని ఏర్పాటు చేసిన తర్వాతనే రైతు భరోసా క్రింద రైతులకు నిధులు మంజూరు చేస్తామని అప్పటివరకు రైతు భరోసా నిధులు విడుదల చేసేది లేదని ఆయన స్పష్టం చేయడంతో ఒక్కసారిగా భారాసా శ్రేణులు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయలేదని ఆరోపించారు రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే. బేశరతుగా రైతులకు బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం రహదారిపై సిఎం దిష్టిబొమ్మను దహనం చేశారు రాస్తారోకో సందర్భంగా ప్రధాన రహదారిపై ఇరుపక్కల భారీగా వాహనాలు నిలిచిపోయాయి స్థానిక పోలీసులు ఆందోళన కారులను శాంతిపజేయడంతో భారాసా నాయకులు ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మండల భారస అధ్యక్షుడు జలంధర్ రెడ్డి ఎల్లారెడ్డి సొసైటీ అధ్యక్షులు ఎగుల నర్సింలు మునిసిపల్ సభ్యులు ఎరుకల సాయిలు భారాసా నాయకులు శ్రవణ్, నాగం సురేందర్, నాగం రాజయ్య, మల్లారెడ్డి, రాము, ఇమ్రాన్, భర్కత్, బబ్లూ, దయాకర్, గంగారెడ్డి, గోలి వసంతం అలీల్ పాషా, గుండ అరవింద్ గుప్తా, విఠల్, నారాయణ, దేవదాస్, రాజు, పాటు రైతులు భారాసా కార్యకర్తలు నాయకులు పాల్గన్నారు

## అకాల వర్షంతో తడిసిన ధాన్యం

### -కొనుగోలు లేక ......

### -భయాందోళనలో రైతులు......

రెంజల్, సూర్య మేజర్ న్యూస్, అక్టోబర్ 20

శనివారం తెల్లవారుజామున ఉరుములు మెరుపులతో వర్షం కురిసింది. అక్కడక్కడ చేతికొచ్చిన వరి పంట నేలకొరిగింది. అకాల వర్షంతో కల్లాల వద్ద ఆరబెట్టినటువంటి వరి ధాన్యం తడిసి ముద్ద కావడంతో రైతులు భయాందోళనకు గురయ్యారు. వారం 15 రోజుల నుండి వరి ధాన్యం కోసి మద్దతు ధర కోసం రోడ్లపై, పొలాల కల్లలలో తేమశాతం కొరకు ఆరబెట్టి న ధాన్యం వర్షంతో తడిసిపోవడంతో రైతులు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాక, ప్రైవేటు దళారుల వద్ద ధర లేకపోవడంతో, అకాల వర్షానికి దాన్యం మొత్తం తడిసిపోయిందని రైతులు ఆవేదనను వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి, తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలని రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.



## రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి : మంత్రి జూపల్లి కృష్ణారావు

### – ప్రజా పాలన అందించడమే ధ్యేయం

### – టిఆర్ఎస్ ప్రభుత్వం దోపిడీతోనే ఆర్థిక సంక్షోభం

కామారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, అక్టోబర్ 20




రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు అన్ని రంగాలలో ప్రాధాన్యత కల్పిస్తూ ప్రజాపాలన కార్యక్రమాన్ని చేపట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే ధ్యేయంగా ముందుకెళ్తుందని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఆదివారం స్థానిక సత్యాగార్డెన్ లో జరిగిన సభలో ఆయన మాట్లాడారు.. అంతకు ముందు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా ప్రమాణస్వీకారం చేసిన చంద్రకాంత్ రెడ్డిని అభినందించారు. ఆయనను చైర్మన్ చాంబర్లో ఘనంగా సత్కరించారు.అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన అన్ని గ్యారెంటీలను ఇప్పటికే రాష్ట్ర మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం, అమలు చేస్తున్నామని అన్నారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, 10 లక్షల వరకు ఆరోగ్య భీమా, అందించడం జరుగుతుందని అన్నారు. రాబోయే రోజుల్లో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లను అందించేందుకు కృషి చేయడం జరుగుతుందని అన్నారు. కొత్త రేషన్ కార్డులను కూడా త్వరలో అందిస్తామన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం ఇప్పటికే రైతన్నలకు రెండు లక్షల రుణమాఫీ చేయడం జరిగిందని అన్నారు. 2 లక్షల కు పైగా ఋణమున్నవారిని కూడా రుణమాఫీ సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. రాష్ట్రాన్ని టిఆర్ఎస్ ప్రభుత్వం ఆర్థికంగా లూ టీ చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ముందుకెళ్తుందని అన్నారు. గ్రామాలలో గ్రంధాలయాలను అభివృద్ధి చేస్తామన్నారు. టిఆర్ఎస్ పార్టీ పొద్దున లేస్తే కాంగ్రెస్ పార్టీని విమర్శించడమే పనిగా పెట్టుకున్నాను అన్నారు. పదేండ్ల ప్రభుత్వ హయాంలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లోలూ టీ చేసిందన్నారు.. ఈరోజు మేము ఏ పని చేయవలసి వచ్చేది కాదని అన్నారు. వారి ప్రభుత్వంలో ప్రజలకు ఎం చేశారని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ సోనియా గాంధీకే దక్కుతుందని అన్నారు.రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలవాల్సిన అవసరం ఉందని అన్నారు.తెలంగాణలోని గ్రాడ్యుయేట్ లందరూ ఆలోచించవలసిన అవసరం ఉందని అన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడవ నడవడానికి . ఓటు వేయవలసిన అవసరం ఉందని అన్నారు.రాష్ట్రంలో మరో నాలుగు లక్షల మందికి దీపావళి తర్వాత రుణమాఫీ చేస్తామని అన్నారు. పంట భూముల ప్రక్షాళన జరుగుతున్నందున కొంత ఆలస్యం జరుగుతుందన్నారు. పదేళ్ల కాలంలో టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన లూటీని గ్రాడ్యుయేట్లు గమనించి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీలను గెలిపించాలని కోరారు. టిఆర్ఎస్ పార్టీ వైఫల్యాలను గమనించి ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఆనాడు ఇందిరా గాంధీ గరీభి హటావో అని నినాదంతో బ్యాంకులను జాతీయకరణ చేసి నాడు ప్రజలకు అండగా నిలిచింది అన్నారు. ప్రజలను అన్ని రంగాలలో అనిచి వేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిందే చేస్తుందన్నారు. ప్రతి సంక్షేమ పథకాన్ని అర్హులకు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందు ఉంటుందని అన్నారు.టిఆర్ఎస్ పార్టీ నాయకులను ఎవరో నమ్మరని అన్నారు.టిఆర్ఎస్ పార్టీ చేసిన లూటీలు ప్రజలు గమనించాలని అన్నారు. రాష్ట్రంలో మనుగడ లేదని అన్నారు..ఆ పార్టీని నాయకులను ఏనాడో మర్చిపోయారని తమ ఉనికిని కాపాడుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలంటే అన్ని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులనే గెలిపించాలని సూచించారు.మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ తాహర్ బిన్ హందాన్ , చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు,మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియా చంద్రశేఖర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు పండ్లరాజు, మండల అధ్యక్షులు గూడెం శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి, సుభాష్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూర్ లో ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం.

నాగిరెడ్డి పేట్, అక్టోబర్ 20, సూర్య మేజర్ న్యూస్,

నాగిరెడ్డిపేట్ మండలంలోని ఆత్మకూర్ జడ్ పీ హెచ్ ఎస్ పాఠశాలలో 2009-10 విద్య సంవత్సరంలో చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం 14 సంవత్సరాల తరువాత కలుసుకొని ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరుపుకున్నారు, ఈ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం లో భాగంగా తమకు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులను శాలువలు పూల మాలలు వేసి ఘనంగా సత్కరించారు, అనంతరం ఉపాధ్యాయులకు జ్ఞాపికలను బహుకరించారు,ఈ క్రమంలో పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ.. తాము బౌతికంగా ఒకరికొకరు దూరంగా ఉన్న, తమతో ఒకరికొకరికి గల అనుబంధం, ప్రేమ ఆప్యాయతలు, జ్ఞాపకాలు శాశ్వతంగా తమలోని ఉంటాయని తెలియజేశారు. 14 సంవత్సరాల తరువాత తాము తిరిగి ఒక చోట కలవడం తమకు చాలా ఆనందాన్ని కలిగిస్తుందని పూర్వ విద్యార్థులు తెలిపారు.తాము చదివిన పాఠశాలకు తమ వంతుగా ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో, ప్రధాన ఉపాధ్యాయుడు ఆత్మారాం, ఉపాధ్యాయులు, శ్రీనివాస్, సాయిలు, సురేష్,మైపాల్, సురేందర్, సాయిలు, పూర్వ విద్యార్థులు గోపాల్, రియాజ్, నహిద్, సంతోష్, రమ్య, సౌమ్య, ఒమేల, షాజియా, తదితరులు పాల్గొన్నారు.